**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 17 నవంబర్, 2019.**

**భాషా సమస్యకు బిజెపి మతం రంగు పులమడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇటువంటి చర్యలను మానుకోవాలని బిజెపిని కోరుతున్నది.**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలుగుమీడియం తరగతులను రద్దు చేసి మొత్తం ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టింది. ఈ విషయంపై ఆయా పార్టీలు, సంఘాలు, మేధావులు, తెలుగుభాషా అభిమానులు తమ ఆందోళనలను, నిరసనలను వివిధ రూపాల్లో వ్యక్తం చేస్తున్నారు.

కానీ బిజెపి దీనికి కూడా మతం రంగు పూసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నది. భాష పేరుతో మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం గర్హనీయం. బిజెపి ఈచర్యలను ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు, భాషాభిమానులు ఖండించాలని, ఈ చర్యలపట్ల అప్రమత్తంగా ఉండాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

బిజెపి విష ప్రచారానికి అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం తెలుగుమీడియంను పునరుద్ధరించాలని కోరుతున్నాము. క్రైస్తవ సంఘాలు కూడా సంయమనం పాటించాలని, తెలుగుమీడియం పునరుద్ధరణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి